



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శనివారం 25 జూలై 2026

విజయ్ ఆంటోని పుట్టిన రోజు సందర్భంగా

## 'నాన్న కుట్టి'

### నుంచి కూల్ పోస్టర్ విడుదల

కంటెంట్‌కి ప్రాధాన్యతను నిస్తూ కథల్ని ఎంచుకుంటూ ఉంటారు విజయ్ ఆంటోని. ఆయన సినిమాలు అంటే తెలుగు ఆడియెన్స్‌లో సహజంగానే ఆసక్తి ఏర్పడుతుంది. వరుస ప్రాజెక్టులతో విజయ్ ఆంటోని ప్రస్తుతం బిజీగా ఉన్నారు. రీసెంట్‌గానే 'వంద దేవుళ్ళు' అనే సందేశాత్మక చిత్రంతో అందరినీ మెప్పించారు. ప్రస్తుతం ఆయన మరో డిఫరెంట్ కథను ఎంచుకున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో విజయ్ ఆంటోనీ హీరోగా చేస్తున్న చిత్రం 'నాన్న కుట్టి'. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ విజయవంతంగా పూర్తయింది.

ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. తాజాగా విజయ్ ఆంటోని బర్త్ డే సందర్భంగా మరో కూల్ పోస్టర్‌ను విడుదల చేశారు.






## 'కపాలి'

### టెర్రిఫిక్ ఫస్ట్ లుక్ రిలీజ్

హీరో రోహిత్ నారా ప్రస్తుతం పోలీస్ నేపథ్యంలో సాగే సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు రామ్ గన్ని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సప్త అశ్వ మీడియా వర్క్స్ బ్యానర్‌పై కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మించగా, విజయ్ కృష్ణ లింగమనేని సమర్పిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తున్నారు. రోహిత్ నారా పుట్టినరోజు సందర్భంగా, చిత్ర నిర్మాతలు ఆకట్టుకునే ఫస్ట్-లుక్ పోస్టర్‌తో పాటు సినిమా టైటిల్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి 'కపాలి' అనే పవర్ టైటిల్ ఖరారు చేశారు.

ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రోహిత్ నారా ఇంటెన్స్ ఎమోషన్స్ తో కనిపిస్తున్నారు. కనిపించని ఓ శక్తితో పోరాడుతున్నట్లు పోస్టర్‌లో చూపించారు.



## 'పళ్ళబురుసు'

### నుంచి కొత్త సోకు సాంగ్ రిలీజ్

అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న చిత్రం 'పళ్ళబురుసు' ఫస్ట్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి పాట 'కొత్త సోకు' లిరికల్ వీడియోను విడుదల చేశారు. పల్లె వాతావరణం, జానపద సంగీతం, పండుగ సందడిని ఆవిష్కరిస్తూ వచ్చిన ఈ పాట సినిమా ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది.

కథానాయకుడి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందిన 'కొత్త సోకు' పాట సరదా సాహిత్యం, ఆకట్టుకునే బీట్‌తో అలరించింది "అంగి జూడే... ఆతడి పొంగు జూడే... దోతి రంగు జూడే..." అనే క్యాచీ హుక్ లైన్ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, పళ్ళబురుసు ప్రపంచానికి ఓ అందమైన పరిచయాన్ని ఇస్తోంది.

## శ్రీమతి నందమూరి బసవరామతారకం గారి శత జయంతి సందర్భంగా 'నందమూరి బసవరామతారకం ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్' ప్రారంభం

### అన్నదాన కార్యక్రమంతో మొదలైన 'నందమూరి బసవరామతారకం ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్' ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనుంది - ట్రస్టీ ఛైర్మన్ నందమూరి మోహనకృష్ణ గారు




విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి సతీమణి శ్రీమతి నందమూరి బసవతారకం గారి శతజయంతి సందర్భంగా నేడు ఆ కుటుంబ సభ్యులు ఆమె పేరుతో 'నందమూరి బసవతారకం ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్' ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాదులోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ దగ్గర ఆమె జయంతి సందర్భంగా వేడుకలు జరుపుకుంటూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నందమూరి బసవతారకం ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలను నందమూరి కుటుంబ సభ్యులు వహిస్తూ చైర్మన్ గా నందమూరి మోహనకృష్ణ గారు, మేనేజింగ్ ట్రస్టీగా నందమూరి మోహన రూపా గారు, ట్రస్టీలుగా నందమూరి సీమంతిని గారు, తుమ్మల ప్రసన్నకుమార్ గారు బాధ్యతలు చేపట్టారు.

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607




# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు




ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శనివారం 25 జూలై 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607



# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శనివారం 25 జూలై 2026






Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శనివారం 25 జూలై 2026







Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /శనివారం 25 జూలై 2026


# ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 7, వంశీ ఇంటర్నేషనల్ అవార్డ్స్

## 2 సొంతం చేసుకున్న ప్రముఖ గాయని రావినూతల నాగమణి శేఖర్, (హర్ష రాక్) ..

### 22.07.2026 న బుధవారము, ఎలైట్ ఆర్టిస్ట్ ఆడిటోరియం (ఏ ఏ ఏ) లో హిమాయత్ నగర్ నందు మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు కొనసాగిన రికార్డుల పర్వం




యువతేజం ట్రస్ట్, కలాం విజన్ తిరుపతి వారి ఆధ్వర్యంలో రాగ రంజనీ స్వరార్చన కళా సేవా సంస్థ పాటకు పట్టాభిషేకం సీజన్ 25 సిల్వర్ ఎపిసోడ్ లో 31 మంది సినీ గేయ రచయితలు మరియు సంగీత దర్శకుల సంయుక్త పాటలను,.2.45ని.పీ నుండి 7గ్రా.వీ గంటకు 10 పాటలు చొప్పున 15 మంది గాయకులతో కలిసి 61 పాటలు అవలీలగా పాటల పర్వము కొనసాగింది 7 రికార్డులు కైవసం చేసుకున్న రాగ రంజనీ స్వరార్చన కళా సేవా సంస్థ అదినేత్రి ఫౌండర్, శ్రీమతి నాగమణి శేఖర్ (హర్షా రాక్స్)గారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ శ్రీ గజల్ శ్రీనివాస్, విశిష్ట అతిథిగా శ్రీ వంశీ రామరాజు ( వంశీ థియేటర్ ఆర్ట్ ఫౌండేషన్ అధినేత) ప్రత్యేక ఆహ్వానితురాలు అంజనీ కుమారి .. పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని యువ తేజం ట్రస్ట్ డ కలాంవిజన్, చైర్ పర్సన్ డాక్టర్ కరిముల్లా, లయన్ బుక్ ఆఫ్ రికార్డ్, అబ్దుల్ కలాం రికార్డ్, నోబుల్ డ గోబుల్ , రికార్డ్ , ఢిల్లీ ఇంటర్నేషనల్ లండన్ బుక్ ఆఫ్ రికార్డ్. హైదరాబాదు లయన్ బుక్ ఆఫ్ రికార్డు, మైల్ స్టోన్ ఇంటర్నేషనల్ రికార్డ్, వెబ్ ఇంటర్నేషనల్ రికార్డ్, ×దీ రికార్డు, వంశీ మహా నంది మ్యూజికల్ అవార్డు, వంశీ ఇంటర్నేషనల్ మ్యూజిక్ అవార్డు ఆంధ్రప్రదేశ్, మరియు తెలంగాణ సంయుక్త రాష్ట్రాలలో చూసుకుంటే ఒక గాయని ఒక్కరోజు లో ఇన్ని రికార్డ్స్ సొంతం చేసుకోవడం, రెండు రాష్ట్రాలే కాదు భారతదేశంలో గర్వించదగ్గ విషయము అని గజల్ శ్రీనివాస్ అన్నారు, స్త్రీలను ఎక్కడ గౌరవించుకోవడం జరుగుతుందో అక్కడ ఇలాంటి స్త్రీమూర్తులు లతో ప్రాంతం కళకళలాడుతుంది అని కొని యాడరు, వంశీ రామరాజు మాట్లాడుతూ నాగమణి మొదట నుండి చాలా కష్టపడి తన జీవితంలో ఒక్కొక్క

మైలురాయి అధికమిస్తూ చివరికి ఇన్ని రికార్డ్స్ ని సొంతం చేసుకుంది అన్నారు, ప్రముఖ సాహిత్య వేత్త, రచయిత విశేషకులు డాక్టర్ జ. నారాయణస్వామి పర్యవేక్షణలో రికార్డుల పర్వం కొనసాగినది, ప్రముఖ గాయకుడు త్రీనాథ్ రావు మాట్లాడుతూ నాగమణి చాలా కష్టపడి జీవితంలో పైకి వచ్చినది, సినిమా సాంగ్స్ మరియు నటన రంగంలో యాంకరింగ్ రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంది, చాలా చిన్న కుటుంబం నుండి ఈ సంగీత ప్రపంచంలోకి ఎగిసిపడిన తారాజువ్వ నాగమణి, అన్నారు, విజయ్ చిత్ర అధినేత విజయ్ కుమార్ మాట్లాడుతూ పేద కుటుంబం నుండి ఎదిగి అంచలంచెలుగా ఎదుగుతూ ఈ స్టేజికి రావటం చాలా గొప్ప విషయం ఈమె విజయంలో తన భర్త చంద్రశేఖర్ పాత్ర చాలా ఉంది అని అన్నారు, ప్రముఖ బిల్డర్ గాయకుడు దేవేంద్ర గౌడ్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనడంలో సందేహం లేదు ,ఉదాహరణ గాయని నాగమణి , ఆమె పట్టుదల కృషి, ఫ్యాషన్, సుదీర్ఘ ప్రయాణం లో ఇది ఒక మైలురాయి అని కొనీ యాడారు, గౌరవ అతిధి దామోదర్ నాగేందర్ మాట్లాడుతూ జీవితంలో మంచి స్నేహితులు దొరకటం.. మంచి కుటుంబం దొరకటం చాలా అదృష్టం ఆ అదృష్టాన్ని అంజనీ కుమారి ద్వారా ఆమె తల్లిదండ్రులు ద్వారా ఆమె భర్త కుటుంబ సభ్యులు ద్వారా నూటికి నూరు శాతం ఆమె దక్కించుకొన ఈ విజయానికి వాళ్ల ప్రోత్సాహంతో పట్టుదలతో మార్గాన్ని సునాయాసంగా అధికమించి రికార్డులను సొంతం చేసుకున్నారు అని అన్నారు, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన అంజనీ కుమారి , కార్యక్రమాన్ని ముందుండి నడిపించినారు, యాంకర్ గా సాహితీవేత్త, గాయని శ్రీమతి అమృత వల్లి కూచిభట్ల, వ్యాఖ్యాతగా వ్యవహరించారు, ఈ కార్యక్రమాన్ని ఆమె ఒక్కొక్క పాట రాసిన రచయిత పాడిన వాళ్ళ పేర్లు పాట సంఖ్య , పాటకి సంగీతాన్ని సమకూర్చిన వారి పేరు సినిమా పేరు, ప్రతి ఒక్క పాటకు క్లుప్తంగా చెప్పుకుంటూ సభను రంజింప చేసినారు, రెండు తెలుగు సంయుక్త రాష్ట్రంలో ఇలా రికార్డ్స్ 5 గంటలలో 61 పాటలు విరామం తీసుకోకుండా పాడి రికార్డ్స్ కైవసం చేసుకున్న ఏకైక సింగర్ శ్రీమతి నాగమణి, అని తోటి గాయని అని సభాధ్యక్షులు నారాయణ స్వామి గారు గర్వంగా కొనియాడారు, ఈ కార్యక్రమంలో అమె గొంతు హస గాత్రం అందించిన గాయకులు ఆమెకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసినారు, ఆమెతో పాడిన గాయకులు త్రినాధరావు, రాక్ స్టార్ శ్రీనివాస్, దేవ కృష్ణ, చాక్లెట్ బాయ్ మోహన్, వెంకటరత్నం,వెంకట్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ మూర్తి, దేవేందర్ గౌడ్, డాక్టర్ మురళి, రవిబాబు వినయ్ కుమార్, రమేష్, సుధాకర్, గంగ రాజు, అవినాష్, ఆమె పాటకు సహాయ గాయకులుగా కొనసాగినారు, వారి ప్రోత్సాహం ఆమె విజయానికి తోడ్పాటు ఈచ్చినది, గజల్ శ్రీనివాస్ తన గజల్స్ తో సభను ఆకట్టుకున్నారు, దాదాపు సభా కార్యక్రమం 8 గంటల నుండి 10:00 దాకా కొనసాగినది సభకు విచ్చేసిన గాయనీ గాయకులు నాగమణి పాటలు ముఖ్యఅతిథి గజల్ శ్రీనివాస్ ఉపన్యాసం, ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసాయి, వంశీ రామరాజు, గజల్ శ్రీనివాస్ అంజనీకుమారి కరిముల్లా ప్రసన్న చందోలు చేతుల మీదుగా అవార్డ్స్ ని రికార్డ్స్ ని నాగమణి తీసుకున్నారు, ఆమెను ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించినారు, నాగమణి, శేఖర్ తో,

సహాకారం రికార్డు సందర్భంగా ఆమె కలిసి పాడిన వారికి ఘనంగా రికార్డు పురస్కారముతో సత్కరించినారు, ఈ కార్యక్రమానికి వచ్చిన గాయని గాయకులకు రిటర్న్ గిఫ్ట్స్ ముఖ్య అతిథి గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథిలకు ఘనంగా సత్కరించడం జరిగినది, అంజనీ కుమారి పుట్టినరోజు మరియు నాగమణి శేఖర్ పుట్టినరోజు, నాగమణి శేఖర్ పెళ్లిరోజు ఈ జులై నెలలో సందర్భంగా గాయని గాయకుడు గజల్ శ్రీనివాస్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగినది, మన రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఏకైక గాయని ఒక రోజు ఇన్ని రికార్డ్స్ సొంతం చేసుకుని ఆమె పేరుని ఆమె రికార్డు చేసుకున్నారు అని ఆ రికార్డు ఆమె చిరస్థాయిగా ఉండాలి అని గజల్ శ్రీనివాస్ గారు, అన్నారు ఈ కార్యక్రమానికి గాయనీ గాయకులు అభిమానులు రావడం సభా కార్యక్రమం ఎంతో ఉన్నతముగా ఉత్సాహంగా కనులు విందుగా ఒక పండగ వాతావరణం లా కొనసాగినది,